సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 2 మార్చి 2024 : పేజీలు 9

# పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం

- శిల్పారామంకు పూర్వ వైభవం తీసుకువస్తాం
- నిథమ్, శిల్పారామంను సందర్శించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావ



మాదాపూర్,మేజర్ న్యూస్ : పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపడంతో పాటు ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పర్యాటక రంగాన్ని అభివృాఎద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి అమలు చేస్తుందని పర్యాటక, సాంస్కృాఎతిక శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు అన్నారు. కాంక్రీట్ జంగల్ హైటెక్ సిటీలో పల్లె అందాలను వెదజల్లుతున్న శిల్పారామానికి పూర్వవైభవం తీసుకువస్తామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృాఎతిక శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు అన్నారు. పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపడంతో పాటు ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పర్యాటక రంగాన్ని అభివృాఎద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి అమలు చేస్తుందని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో దేశంలోనే అత్యుత్తమ పర్యాటక, ఆతిథ్య ఉన్నత విద్యా, శిక్షణ సంస్థగా నిథమ్ ను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. శుక్రవారం గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (నిథమ్) సంస్థను, మాధాపూర్ లోని శిల్పారామంను

మిగతా 2లో

# ప్రాధాన్యత రంగాలకు బ్యాంకులు తోడ్పడాలి

- విద్య,గృహ రంగాలకు రుణాల ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రాధాన్యత రంగంకింద విద్య,గృహ రుణాలను అందించేందుకు బ్యాంకులు ఎంతో తోడ్పాటు అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా కన్సల్టెవ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య రుణాలు అందించేందుకు కళాశాలల్లో,విద్యా రుణ శిబిరాలను నిర్వహించి,విద్యార్థులకు రుణాలను అందించాలని ఆయన ఆదేశించారు. పేదలకు గృహ రుణాలు అందించాలని, స్వయం సహాయక సంఘాలకు స్వనిధిద్వారా ఏస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ వర్గాలకు రుణాలు సకాలంలో అందించేందుకు

మిగతా 2లో

# జర్నలిస్టులకు త్వరలో ఇండ్ల స్థలాలు

- జేఎన్జే సొసైటీ సభ్యులకు తొలి ప్రాధాన్యం
- సీఎం రేవంతడ్డి నుంచి సానుకూల స్పందన
- సీనియర్ పాత్రికేయుడు శ్రీనివాస్రెడ్డి వెల్లడి
- మీడియా అకాడమీ చైర్మన్గా బాధ్యతలు



హైదరాబాద్,మేజర్న్యూస్: జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సీఎం రేవంతడ్డి పూర్తి సానుకూలంగా ఉన్నారని, ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నదని సీనియర్ పాత్రికేయుడు కే శ్రీనివాస్రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టారు. బషీర్బాగ్ ప్రెస్క్లమ్లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ.. రెండజుల క్రితం తాను సీఎంను కలసినప్పుడు రాష్ట్రంలోని జర్నలిస్టుల ఇండ్లస్థలాల గురించి చర్చించినట్టు చెప్పారు. జర్నలిస్టుల సమస్యలపై సీఎంకు పూర్తి అవగాహన ఉన్నదని తెలిపారు. హైదరాబాద్లోని జవహర్లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులకు

మిగతా 2లో

# ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- పరిశీలించిన ఎండీ సుదర్శన్ రెడ్డి
- ట్యాంకర్ డెలివరీలో ఆలస్యం లేకుండా చూడాలని ఆదేశం
- డిమాండ్ను బట్టి డెలివరీ టైమింగ్స్ పెంచాలని సూచన

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి పరిధిలో ఉన్న పలు ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఎండీ సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూబ్లీహిల్స్ వెంకట గిరి, కొండాపూర్, మాదాపూర్ లో పలు ఫిల్లింగ్ స్టేషన్ల ఎండీ శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా వెంకట గిరి ఫిల్లింగ్ స్టేషన్ కు వెళ్లిన ఎండీ.. ట్యాంకర్ బుకింగ్, డెలివరీ తదితర వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుకింగ్ టైమింగ్స్, ఏ సమయానికి డెలివరీ ప్రారంభిస్తున్నారు? అనే విషయాలు కనుక్కున్నారు. ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ పరిశీలించారు. లాగ్ బుక్స్ సక్రమంగా నిర్వహించాలని.. అందులో టైమింగ్స్ తప్పని సరిగా

మిగతా 2లో





## పర్యాటక రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం

**మొదటి పేజీ తరువాయి :**
పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. నిథమ్ లో అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించిన మంత్రి అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో పర్యాటక, ఆతిథ్య రంగానికి ప్రాధాన్యం పెరుగు తుందని, దీంతో ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయని అన్నారు. హోటల్ మేనేజ్మెంట్ అండ్ హాస్పిటాలిటీ కోర్సులు పూర్తి చేసుకు న్న వారు సులువుగానే ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. నిథమ్ లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు ఉపకరణాలు, కొత్త కోర్సులు, తదితర అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశిం చారు. అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని, గైడ్స్ కు ఫారెన్ లాంగ్వేజ్ కోర్స్ లను కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని, దీనికి ఇఫ్లూతో అనుసంధానం కావాలని అన్నారు. అనంతరం మాదాపూర్ లోని శిల్పారామాన్ని మంత్రి జూపల్లి సందర్శించారు. శిల్పారామం నిర్వహణ, అభివృద్ధిపై అధికారుల తో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో శిల్పారామం నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, లోతుగా అధ్యయనం చేసి శిల్పారామం ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. శిల్పారామంకు పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిథమ్ డైరెక్టర్ కె. నిఖిల, టిఎస్ టిడిసి ఎండీ రమేష్ నాయుడు, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్ రావు తదితరులు పాల్గొన్నార్లు.

## జర్నలిస్టులకు త్వరలో

# ఇండ్ల స్థలాలు

**మొదటి పేజీ తరువాయి :**తొలి ప్రాధాన్యంగా ఇండ్లస్థలాలు ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్, ఇంటి స్థలం, హెల్త్ కార్డు వచ్చేలా కృషి చేస్తానని, ఈ హెల్త్ కార్డులు అన్ని దవాఖానల్లో చెల్లుబాటయ్యేలా చూస్తానని చెప్పారు. సీఎం అధ్యక్షతన వారంలోగా జరిగే సమావేశంలో అన్ని విషయాలు చర్చిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఎం సీపీఆర్వో అయోధ్యరెడ్డి, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, ఏపీ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి, ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీనివాస్, సి యాసత్ దినపత్రిక సంపాదకులు అమీర్ అలీఖాన్, మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, టీయూడబ్ల్యూజే నాయకుడు విరాహత్ అలీ, సీపీఐ జాతీయ నాయకుడు కే నారాయణ, రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు.

## ప్రాధాన్యత రంగాలకు బ్యాంకులు తోడ్పడాలి

**మొదటి పేజీ తరువాయి :**తగిన దృష్టిని కేంద్రీకరించాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యతేతరా రంగం మొత్తం లక్ష్యం రూ. 26463కోట్లు కాగా, 22822.35కోట్లు సాధించడం జరిగిందని,విద్యా రుణ లక్ష్యం రూ. 1290.62కోట్లు కాగా, 551.46కోట్లు ,ప్రాధాన్యత రంగం లక్ష్యం రూ. 5472.16కోట్లు కాగా, 2040.70 విద్య రుణ లక్ష్యం 1023.76 సాధించడం జరిగిందని,ఏగుమతి క్రెడిట్ లక్ష్యం 390కోట్లు కాగా, 256.87కోట్లు సాధించడం జరిగిందని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ.ఎల్.డి.ఓ. డిపోజిత్ బారువా,నాబార్డ్ డిడిఎం గౌరి శంకర్,ఎల్.డి.ఎం. జి.ఎం. సుబ్రమణ్యంతోపాటు వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగులకు 1వ తేదిన జీతాలు రావడంపట్ల సి.ఎం. రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

### నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులందరికి మార్చి,1వ తేదినే వారి వారి ఖాతాల్లో జీతాలు వేసినందుకు తమ రాష్ట్ర సంఘం తరపున ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లు తెలిపారు. శుక్రవారం వారు తెలంగాణ జిల్లాలోని పలు జిల్లాల్లో పర్యటించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో నాల్గవ తరగతి ఉద్యోగులకు సకాలంలో



జీతాలు బ్యాంకు ఖాతాల్లో పడేవికావని,దీంతో నాల్గవ తరగతి ఉద్యోగులు జీతాలకోసం ఎంతో నిరాశకు గురికావడమేగాక, ఎంతో వేచిచూసేవారని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాల్గవ తరగతి ఉద్యోగులకుకూడ అందరు ఉద్యోగుల మాదిరిగానే ఒకటవ తేదినే నెలసరి జీతాలు వారి ఖాతాలు వేసినందుకు నాల్గవ తరగతి ఉద్యోగులు,వారి కుటుం బాలు ఎంతో ఆనందోత్సవంలో ఉన్నారని వారు చెప్పారు. ప్రతి నెల ఒకటవ తేదినే తప్పని సరిగ్గా నాల్గవ తరగతి ఉద్యోగుల జీతాలు వారి బ్యాంకు ఖాతాల్లో యధావిధిగా పడేటట్లు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**మొదటి పేజీ తరువాయి :** నమోదు చేయాలన్నారు. ట్యాంకర్ డెలివరీలో ఆలస్యం లేకుండా చూడాలన్నారు. బుక్ చేసిన వెంటనే.. ట్యాంకర్ డెలివరీ చేయడానికి ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. పెండెన్సీని తగ్గించుకోవడానికి.. స్థానిక అధికారులు వాళ్ల పరిధిలో ప్లాన్ చేసుకోవాలని వివరించారు. బుకింగ్ ఎక్కువ వస్తూ.. డెలివరీలు పెండింగ్ లో ఉన్న కేంద్రాల్లో రెండు షిఫ్టుల్లో పని చేయడానికి తగిన సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. డిమాండ్ ను బట్టి.. డెలివరీ టైమింగ్స్ ను కూడా పెంచుకోవాలని వివరించారు. ట్యాంకర్లలో నింపుతున్న నీటి శాంపిల్ తీసుకుని పరీక్షించారు. ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పంపు రూమ్ లను, క్లోరినేషన్ రూమ్ లను కూడా పరిశీలించారు. **★ట్యాంకర్ డ్రైవర్లతో ఎండీ ఇంటరాక్షన్★** ట్యాంకర్ డ్రైవర్లతో ఎండీ సుదర్శన్ మాట్లాడారు. ట్యాంకర్ డెలివరీల్లో ఏవైనా ఇబ్బందులున్నాయా? అని ఆరా తీశారు. ట్రాఫిక్ జామ్ సమయాల్లో ట్యాంకర్ డెలివరీ ఆలస్యమవుతుందని ఎండీ గుర్తించారు. ట్యాంకర్ ఇన్ ఛార్జులతో మాట్లాడి ఈ పాస్ మిషన్, స్మార్ట్ కార్డుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలన ఫిల్లింగ్ స్టేషన్లలోని సీసీ కెమెరాలు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో పరిశీలించారు. ఇప్పటికే అన్ని స్టేషన్ల కెమెరాలు ప్రధాన కార్యాలయానికి అనుసంధానమై ఉన్నాయని.. నిరంతరం వాటి ద్వారా అక్కడి పరిస్థి తిని పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, సీజీఎం విజయరావు, సంబంధిత జీఎం, డీజీఎం, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## దారుస్సలామ్‌లో నిర్వహించే మజ్లిస్ పార్టీ ఆవిర్భావ వేడుకల గురించి నగర పోలీస్ కమిషనర్‌ను కలిసిన పార్టీ ఎమ్మెల్యే

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దారుస్సలామ్‌లోని మజ్లీస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం రాత్రి 10.00 గంటలకు నిర్వహించే మజ్లీస్ పార్టీ 66వ ఆవిర్భావ వేడుకలు నగరం అంతటా నిర్వహి ంచడమేగాక భారీ బహిరంగ సభను నిర్వహిసున్నందున తగిన పోలీసు అనుమతి,పోలీసు బందోబస్తు ఏర్పాట్ల చేపట్టాలని ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డిని కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్,పార్టీ ప్రధాన కార్యదర్శి పాషా ఖాద్రిలు మర్యాద పూర్వకంగా కల్సి వినతిపత్రం అందజేశారు.





బీజేపీ యాత్రః ముషీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ జనసంకల్ప యాత్రలోపాల్గొన్నబీజేపీనేతలు,కార్యకర్తలు–ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ప్రైవేటు ఆసుపత్రులు రోగుల హక్కులను కాపాడాలి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ జిల్లా పరిధిలోని ప్రైవేట్ యాజమానులు, మెడికల్ డైరెక్టర్లకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశానుసారం శుక్రవారం సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్ లోని కిమ్స్ ఆసుపత్రి సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.వెంకటి విచ్చేసి మాట్లాడారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని ప్రైవేట్‌ఆసుపత్రులు రోగుల హక్కులను పరిరక్షించాలని,రోగుల పట్ల మానవీయ కోణంలో ఆలోచించాలని యాజమాన్యాలను కోరారు. ప్రతి ప్రయివేట్ ఆసుపత్రి వారు వారి, వారి రేట్లను తప్పని సరిగా ఆసుపత్రులలో రోగులకు, వారి సహాయకులకు కనిపించే విధంగా ఆయా ఆసుపత్రులలో ప్రదర్శించాలని,రేట్ల ప్రతి సంవత్సరం జూన్ నెలలో తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యం, డివివి కార్యాలయంలో అందచేయవలెనని పేర్కొన్నారు .వీటిలో పేర్కొన్న విధంగానే వ్యాధిగ్రస్తుల నుండి చార్జీలను వసూలు చేయాలని డా.వెంకట్ కోరారు. ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్, రెన్యువల్ తప్పని సరిగా చేయించుకోవాలని లేని పక్షంలో.. 20 చట్ట ప్రకారంపెనాల్టీ వసూలు చేయబడునని తెలిపారు. ఏట్రీషన్‌బయోమెడికల్, ఫైర్ సర్టిఫికెట్లు,ఆక్యుపెన్సీ సర్టిపికెట్లు తప్పని సరిగే కలిగి ఉండాలని, ప్రైవేట్ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ చట్టం ప్రకారం అన్ని రకాల సర్టిపికెట్లు కలిగిలేని, నిబంధనలు ఉల్లంఘిస్తే వైద్యం చేసే ఆసుపత్రులు, నిబంధన లకు విరుద్ధంగా అధిక చార్జీలు వసూలు చేసే ఆసుపత్రులపై చట్ట ప్రకారంచర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటి హెచ్చరించారు. గర్భస్థలింగ నిర్ధారిత నిషేదిత చట్టంను కలెక్టర్ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ పిల్లాలో అమలు పరచుటకై పకడ్బం దీగా చర్యలు చేపడుతున్నామని, చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు జరిపే ఆసుపత్రులు,అబార్షన్లు నిర్వహించే వాటిని గుర్తించి మూసివేయనున్నట్లు డా. వెంకటి తెలిపారు. ఆయ్మ్మాన్ భారత్ లో అన్ని ఆసుపత్రులు నమోదు చేసుకోవాలని ఆయన ఈ బర్త్వోర్బల్ లో ఏప్పటిక-ఏరోజు జరిగిన జననాలను ఆరోజు నమోదు చేయాలని, అంటువ్యాదులకు సంబంధించిన వివరాలను ఎచ్‌ఎంఐఎస్ పోర్టల్ నందు ఎంట్రీ చేయాలని, అంటువ్యాదులు,అంటని వ్యాదులకు సంబందించిన వివరాలు ప్రతి ఆనుపత్రి) యాజమాన్యం ప్రతినెల పిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయములో అందజేయాలని

**● లింగనిర్ధారిత పరీక్షలు చేస్తే కఠిన చర్యలు, ● జిల్లా వైద్య ఆరోగ్యశాఖా అధికారి డా.జె.వెంకటి**




ఆయన కోరారు. ఐడిఎస్ పి రిహోర్ఫులను కూడా ప్రతి ఆసుపత్రి యాజమాన్యం అందచేయలని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 450 సభ్యులు పాల్గొన్నారు. పై ఆసుపత్రుల యాజమానుల అధ్యక్షుడు డా. బాస్కరరావు మాట్లాడుచూ.. హైదరాబాద్ జిల్లాలోని ప్రతి ఆసుపత్రి) వారు నియమ నిబందనలను అనుసరించి ,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వారివారి ఆసుపత్రులను నిర్వహించు కోవాలని కోరారు. తనిఖీలకు వచ్చే అధికారులకు తప్పని సరిగా ఆసుపత్రి యాజమాన్యాలు సహకరించిలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ డా.మినిష్ శాపర్, దాని సభ్యులు డా. కిషన్ రావు, గైనకాలజి అర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జియమాని,ఓ నిర్మల (ప్రభావతి, అణి) టోరెడ్డి, డా.కల్పని, డా.పర్ష, సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారులు, మలేరియా పిల్ట్ స్పాటి ప్పికల్ మలేరియా అధికారి నిరంజీన్, అధికారి ఆనంద్, ఎక్స్ మాస్ మీడియా అధికారులు రాములు, ఉపమాస్ మీడియా అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. నోట్: హైదరాబాద్ జిల్లా పరిధిలోని సంతాన సాపల్య కేంద్రాలను నిర్వహించే వైద్యులు తప్పనిసరిగా కమీషనర్ తెలంగాణ ప్రభుత్వం ద్వారా లేవల్ 1 సర్టిపికెట్టే పొందిన తర్వాతనే సంతాన సాపల్య కేంద్రాలను ప్రారంభించాలని డా. వెంకటి తెలిపారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

## - మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల్లో భారతదేశ జీడీపీ ఎనిమిది శాతానికి పెరిగిందన్నారు. ఇది రాత్రికి రాత్రి జరిగినది కాదన్నారు. దీని వెనుక కేంద్రం, మోడీ కృషి ఎంతో ఉందన్నారు. సంక్షేమ పథకాలంటే ప్రజలకు మంచి జరిగేలా ఉండాలన్నారు. కానీ ఉచితాలు, కులాల వారీగా ఇస్తామని మభ్య పెట్టేలా ఉండకూడదన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం గతంతో పోలిస్తే నయమేనన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు అసెంబ్లీలో బూతులు వాడే వారని, ఈసారి అసెంబ్లీ కొంత హుందాగా నడిచిందని తెలిపారు. ఇది సంతోషించదగ్గ విషయమన్నారు. కొత్త ప్రభుత్వం చేతిలో బీఆర్ఎస్ చిప్ప పెట్టి పోయిందన్నారు. రైతుబంధు, ఇతర పథకాలకు డబ్బులు లేవన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలో లేకపోయినా తొమ్మిది లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. నలుగురు ఎంపీలు ఉన్నప్పుడే ఇన్ని నిధులు ఇస్తే, ఎక్కువ మంది ఎంపీలను గెలిపిస్తే ఎన్ని నిధులు వస్తాయో ఆలోచించాలన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధికి నిధులు కేటాయించారని పేర్కొన్నారు. కేసీఆర్ ఏడు లక్షల కోట్లు అప్పు చేసి వెళ్తే, ప్రజలు ఇబ్బందులు పడకూడదని కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. ఇన్ని అప్పులు ఉన్నా పథకాలు కొనసాగు- తున్నాయంటే దానికి కారణం మోడీ అన్నారు. తెలంగాణలో 14, 15 ఎంపీ సీట్లు గెలిపిస్తే తొమ్మిది లక్షల కోట్లు కాదు, 25 లక్షల కోట్లు తీసుకొస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని దుష్ప్రచారం చేస్తున్నారని, మేం కూడా కాంగ్రెస్ పై అలా చేయొచ్చున్నారు. కానీ అలా చేయమన్నారు. కాళేశ్వరం మొత్తాన్ని విడిచిపెట్టి మేడిగడ్డ ఒక్కదాన్ని మాత్రమే పట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ఇది ఆవును వదిలిపెట్టి తోకను పట్టుకున్నట్లు ఉందన్నారు. రాజకీయం కోసం మేడిగడ్డ ఇష్యూను వాడుకుంటున్నారని పేర్కొన్నారు. కవితను అరెస్ట్ చేయకపోవడం వల్ల బీఆర్ఎస్ తో కుమ్మక్కు అయ్యామని విమర్శలు చేస్తున్నారన్నారు. ఇది నిజం కాదన్నారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలకు రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నా.. కాంగ్రెస్ అధిష్టానం ముందుకు సాగనివ్వడం లేదన్నారు. చేవెళ్లలో రెండు లక్షల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. నాకు టికెట్ ఇస్తారని ఇప్పటి వరకు ఎవరూ కన్ఫర్మ్ గా చెప్పలేదన్నారు. గతంలో పని చేసినట్లే ఇవుడు కూడా పని చేస్తున్నానని తెలిపారు. గతంలో పది గంటలు పని చేసేవాడినని, ఎలక్షన్స్ కనుక పదహారు గంటలు పని చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ కాంగ్రెస్ ఇస్తానన్న గ్యారెంటీలు సరిగ్గా అందజేయాలన్నారు. కృష్ణా, గోదావరి జలాలు రంగారెడ్డి జిల్లాకు అందలేదన్నారు. చేవెళ్లకు ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఉన్న ఎంపీ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో రోడ్లు ఏమాత్రం బాగాలేవన్నారు. ఈ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ నాయకుడు మరియు మాజీ చేవెళ్ల ఎంపీ; కేఎస్ రత్నం, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే; ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు; కిరణ్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పరిగి; అజ్మీరా బాబీ, జాతీయ ఎస్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు; రాంరెడ్డి, సీనియర్ నాయకుడు, బీజేపీ; బొక్కా నర్సింహారెడ్డి, భాజపా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా పలువురు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే చీరల పంపిణీ

## కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ స్వామి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ తరువున పోటీచేయడానికి ఆసక్తి కనబరుస్తూన్న వేణుగోపాల్ స్వామి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి పేదలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందచేస్తుంది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి 304 సీట్లతో అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. కులమతాలకతీతంగా సమానత్వం, సౌభ్రాతృత్వంతో కలసి మెలసి ఉంటారు సికింద్రాబాద్ ప్రజలని వెల్లడించారు. అందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలనేది కాంగ్రెస్ పార్టీ యొక్క విధానం, ఆశయమాని పేర్కొన్నారు. ఒక మతానికో, ప్రాంతానికో ఆధిపత్యం ఇవ్వడం అసంభవం ఇది ప్రజాస్వామ్య దేశమని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ తీరును రాబోయే పార్లమెంట్ ఎన్నికల వేదికగా ప్రజల్లో ఎండ గడుతామని స్పష్టం చేశారు. అధిష్టానం అవకాశమిస్తే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గము నుండి బరిలో ఉంటానని అత్యధిక మెజారిటీతో గెలుస్తానని తెలిపారు. ఈ కార్య క్రమం లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుడి ఉచితంగా వీల్ చైర్



కాప్రా, మేజర్ న్యూస్ : కుషాయిగూడ లైన్స్ క్లబ్ ట్రస్ట్ , లైన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగుడు సిద్ధార్థ రాజుకు (10సం) వీల్ చైర్ ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కుషాయిగూడ లైన్స్ హాస్పిటల్ చైర్మన్ కొత్త రామారావు హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఎప్పుడు పేద ప్రజలకు పేద విద్యార్థులకు, దివ్యాంగులకు సేవ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అధ్యక్షులు లయన్ నర్సింగ్ గౌడ్, కార్యదర్శి లయన్ హేమంత్ రాజు, ట్రెజరర్ లయన్ గోపాలరావు, లయన్ చంద్రశేఖర రావు, లయన్ రవిశంకర్, లయన్ వెంకటరెడ్డి, బెనర్జీ , లయన్ రామచందర్, లయన్ పురుషోత్తం రావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి అవసరమయ్యే పరిశోధనలు చేయాలి : కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి







కొంపల్లి మేజర్ న్యూస్ : పట్టభద్రులు ఆసక్తిగల రంగాలను ఎంచుకొని రాణించాలన్నారు. సమాజానికి అవసరమయ్యే పరిశోధనలు చేయాలని సూచించారు. పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉద్యోగాలు కల్పించాలని పాఠశాల కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి సూచించారు. శుక్రవారం చైతన్య విద్యా నికేతన్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే, సైన్స్ ఫేర్ నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలు, ప్రసంగాలు, సైన్స్ ప్రాజెక్ట్స్ తో విద్యార్థుల తల్లితండ్రులను, ఉపాధ్యాయులను ఆకర్షించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రిప్రైమరి విద్యార్థులకు ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పాఠశాల కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. అలాగే ఈ నెల 26న జరిగిన సెల్ఫ్ గవర్నింగ్ డే లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ పార్టీ స్పెషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మంగ దేవి, డాక్టర్ శృతి విద్య, నిఖిల్, సాయితేజ, వైస్ ప్రిన్సిపాల్ సరిత, ఇన్చార్జి గీత, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సొసైటీ సభ్యులకు విజ్ఞప్తి

సొసైటీ ఐడెంటిటీ కార్డులు తీసుకోని సభ్యులు ఈనెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఎప్పుడైనా తీసుకోగలరు.

**IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT. AT: HAYATHNAGAR.**

O.S. No. 149 of 2024

Between:
Smt. Ponnuru Hemalatha & others ...Plaintiffs
And
1. The Tahsildar, Hayathnagar Mandal, Ranga Reddy District.
2. All Concerned ... Defendants

To,
D2. All Concerned

Take notice that the above named plaintiffs filed the above suit against you and another for Declaration declaring them as the legal Heirs of Deceased Late (1) Ponnuru Brahmananda Gurukulu @ P.B. Burukul, S/o. Late Bapaiah, Who Died on 24-07-2009, (2) Smt. Ponnuru Vara Lakshmi, W/o. Late P.B.Gurukulu @ Ponnuru Brahmananda Gurukulu, who died on 08-05-2017 and (3) Ponnuru Bhaskar Rao, S/o. Late. P.B.Gurukulu @ Ponnuru Brahmananda Gurukulu, who died on 10-11-2005 and the said Suit is Posted to 27th -03-2024 for any Objections, if any person or persons have any Objections or any Claims they may appear before the above court on 27th-03-2024 at 10-30 am. Either in person or through an Advocate, .filling which the matter will be decided basing on the documents available on records.

//BY ORDER OF THE COURT//
**VEDIRE VENUGOPAL REDDY,** AP/751/1995, **S.RAJKUMAR**
Advocates, Ibrahimpatnam, R.R.District. Ph: 9849171491

# హస్తినాపురం డివిజన్‌ను ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తా -కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నిత్యం డివిజన్లో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించటమే నా ముందున్న ఏకైక లక్ష్యమని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్ 2 లో శుక్రవారం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాయితి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కాలనీలో పది లక్షల తో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు కార్పొరేటర్ కు కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

హస్తినావురం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మిల్లెట్ ఫుడ్ ఆరోగ్యదాయకం

## ప్రముఖ సినీనటి, వ్యాఖ్యాత సుమ







కూకట్ పల్లి, మేజర్ న్యూస్:మిల్లెట్ ఫుడ్ ఆరోగ్య దయకమని ప్రముఖ సినీనటి, వ్యాఖ్యాత సుమ అన్నారు.కూకట్ పల్లి ఆదిత్య నగర్ లో అథెంటిక్ ఈట్స్ ది సౌథర్న్ కేఫ్ ను ప్రముఖ యాంకర్ సుమ కనకాల ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విలేజ్ థీమ్ తో ప్రారంభించిన ఈ అథెంటిక్ ఈట్స్ లో ఇడ్లీ, దోసలతో పాటు న్యూట్రీషియన్ ఫుడ్స్ అయిన జవహర్ దోస,రాగి దోసలతో పాటు 11 రకాల వెరైటీ రుచులను అందిస్తున్నా రన్నారు. నెల్లుట్ల మాధురి ఒక మంచి అభిరుచితో ఈ అథెంటిక్ ఈట్స్ ను ఏర్పాటు చేశారన్నారు. వర్కింగ్ ఉమెన్స్ కు, గృూహిణిలకు కూడా ఈ రెస్టారెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఇద్దరు డాక్టర్లు కలిసి ఈ రెస్టారెంట్ ప్రారంభించారని అందరు ఈ రెస్టారెంట్ ఫుడ్ ను ఆస్వాదించగలరని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అథెంటిక్ ఈట్స్ మేనేజింగ్ డైరెక్టర్ నెల్లుట్ల మాధురి, డాక్టర్ నెల్లుట్ల సృూజన్, ప్రముఖ న్యాయవాది నెల్లుట్ల రంగారావు, డాక్టర్ రామకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్యానికి మేలు చేసే మిల్లెట్ ఫుడ్..** ఆరోగ్యానికి మేలు చేసేది మిల్లెట్ ఫుడ్ అని ప్రముఖ సినీనటి వ్యాఖ్యత సుమ కనకాల అన్నారు. నూతనంగా ఈట్స్ ది సౌథర్న్ కేఫ్ ప్రారంభించిన సుమ తన అభిప్రాయాన్ని మీడియా ప్రతినిధులతో పంచుకున్నారు. ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ముందస్తుగానే ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి మేలు చేసే మిల్లెట్ ఫుడ్ తీసుకుంటే రోగాలు దరి చేరకుండా కాపాడుతుందని ఆమె స్పష్టం చేశారు.



**ఆహా ఏమి రుచి...** జింక్ ఫుడ్ కాకుండా ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు ఆరగిస్తుంటే అథెంటిక్ ఈట్స్ ది సౌథర్న్ కేఫ్ లో కొత్త అనుభూతి కలిగిందని అన్నారు. ఆహారం తీసుకునేటప్పుడు రుచికరమైన మిల్లెట్ ఫుడ్ తో పాటు కొవ్వు ప్రదార్థాలు దరిచేరకుండా ఉండడానికి మిల్లెట్ ఫుడ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.

**సుచికి నిదర్శనం...** అథెంటిక్ ఈట్స్ ది సౌథర్న్ కేఫ్ లో రుచితో పాటు సూచిక నిదర్శనం గా ఉందని ప్రముఖ సినీనటి యాంకర్ సుమ అభిప్రాయపడ్డారు. మంచి ఆహ్లాదకర వాతావరణంలో అందరికి అందుబాటులో ఆరోగ్య దయాకాన్ని ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ హౌస్ అథెంటిక్ ఈట్స్ ది సౌథర్న్ కేఫ్ లో దర్శనమిస్తుందన్నారు. ఇలాంటి అద్భుతమైన వాతావరణంలో ప్రారంభించిన మిల్లెట్ హౌస్ (అథెంటిక్ ఈట్స్ ది సౌథర్న్ కేఫ్) నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## జనరంజకంగా గరికిపాటి నరసింహారావు ప్రవచనం



నల్లకుంట, మేజర్ న్యూస్: సత్యం,దర్మ అచరణ ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని ప్రముఖ ప్రవచకులు,మహా సహస్రావధాని, ప్రవచన పరమహంస, పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం నల్లకుంట లోని శంకర మఠం ప్రాంగణంలో ఆయన శ్రీ మద్భాగవత అంతర్గత గజేంద్ర మోక్షణము పై జనరంజకంగా ప్రవచించారు.మనస్సును ఆత్మలో ప్రతిష్టం చేయడం వల్ల మానవుడు ప్రశాంతంగా జీవితాన్ని కొనసాగించవచ్చునని ఆయన సూచించారు.మానవులు ఆధునిక పోకడలను అనుసరిస్తూ తన గ్రహస్తితిని తానే మార్చుకుంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా భక్తి, సంతృూప్తి,మనస్సు నిశ్చలత, మనోనిగ్రహం, మనోధైర్యం తదితర అంశాలను ఆయన ఆసక్తికరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీరాం ద్రోణం రాజు ' స్వర 'విహారం..



శ్రీరాంద్రోణం రాజు -వ్యవస్థాపక అధ్యక్షులు ' స్వరవిహారం' ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి జరిగింది.డా.పీసీ ఆదిత్య-మహాలక్ష్మి లను (సినీప్రముఖులు) ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమం శ్రీరాంద్రోణం రాజు తో పాటు గాయనీ గాయకులు సినీగీతాలను మధురంగా ఆలపించారు.ఓజర్నలిస్టుగానే గాక శ్రీరాం ద్రోణంరాజులో మంచి సింగర్ ఉన్నాడని వక్తలు ప్రశంసించారు.ఈ కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరిగింది. **-ముషీరాబాద్,మేజర్న్యూస్**



కాప్రా, మేజర్ న్యూస్.. కుషాయిగూడ చాకలి బస్తీలో సీసీ రోడ్ల పనులను శుక్రవారం అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ చాకలిబస్తిలో 600 మీటర్ల పొడవున సిసి రోడ్ల పనులు పరిశీలించడం జరిగింది .అనంతరం ఆమె మాట్లాడుతూ సిసి రోడుల పనులు నాణ్యత లోపం లేకుండా వేగవంతంగా పనులను రానున్న 15 రోజులలో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి , వర్కఇన్స్పెక్టర్ ప్రవీణ్ , కుషాయిగూడ అసోసియేషన్ ప్రతినిధులు బత్తుల శ్రీకాంత్ యాదవ్,వెంకటేష్, క్రాంతి,సాకేత్ గౌడ్,చరణ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి,బాల్ రెడ్డి,యాదగిరి,అంజి రెడ్డి, కె వి ఎల్ ఎన్ రావు,గోపాల్ యాదవ్,సతీష్ గౌడ్ కరీం,వంశీ, సర్ఫారాజ్, హీరా లాల్ నాయక్,లింగం నాయక్,ఖదీర్,బాల్ నర్సింహ,భాను,వెంకట్ రెడ్డి మూస్తాక్ తదితరులు పాల్గొన్నారు

## 3న రవీంద్రభారతిలో మాజీ ప్రధాని పి.వి భారతరత్న పురస్కార సభ

### తెలంగాణ బ్రాహ్మణ సంఘాల జేఏసీ చైర్మన్ జమలాపురపు శ్రీనివాస్ వెల్లడి.

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం అందిన సందర్భంగా రవీంద్రభారతిలో ఈనెల 3న తెలంగాణ బ్రాహ్మణ సంఘాల జేఏసీ తరవున సభను నిర్వహిస్తున్నామని చైర్మన్ జమలావురవు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగులోని దేశోద్ధారక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సభకు చెందిన ఆహ్వాన పత్రికను బ్రాహ్మణ జేఏసీ నాయకులు గూడా రాజేశ్వరరావు, రజినీరావులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతు... ఆర్థిక సంస్కరణల పేరిట దేశాన్ని ఆర్థిక లోటు నుంచి కాపాడిన మహనీయుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని కొనియాడారు. అంతటి మహాత్మునికి భారతరత్న వురస్కారం లభించడం తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 3న ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేసిన పీ.వీ సభకు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ కుటుంబ సభ్యులు కదిలి రావాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ తొలి బ్రాహ్మణ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆత్మీయ అతిథి తెలంగాణ ప్రభుత్వ గౌరవ సలహాదారు హర్కర వేణుగోపాల్, పి.వి



కుటుంబ సభ్యులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. కావున బ్రాహ్మణ సోదర, సోదరీమణులు, అభిమానులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, పాల్గొనాలని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

## ఎల్.బి.స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్రెడ్డి ఈనెల 4వ తేదిన హైదరాబాద్ నగరంలోని ఏల్.బి. స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాలు (సోషల్ వెల్ఫేర్,పోలీస్,ఇతర శాఖలకు చెందిన అభ్యర్థులకు) అందజేయనున్నందున సభ నిర్వహణకు చేపట్టవల్సిన ఏర్పాట్లను శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రెటరి శ్రీధర్,మున్సిపల్ కమీషనర్ రోనాల్డ్ రోస్, నగర అడిషనల్ సి.పి. విక్రమ్సింగ్ మాన్,సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ హనుమంత్రావు తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్,యువనేత ముఠాజయసింహ,మఠానరేశ్,పోతుల శ్రీకాంత్,ఎర్రంశ్రీ నివాస్గుప్తా, గాలివెంకటేశ్,ఎం.దేవయ్య,జి.రాము,ఎం.భాస్కర్,సాయి చాణక్య,క్రాంతి,అనిల్,సాయితదితరుల బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల మేరకు మేడిగడ్డ సందర్శనకు తరలివెళ్ళడం జరిగింది.

## నాణ్యతలో రాజీ పడకుండా వ్యాపారం చేసి ప్రజల మన్ననలను పొందాలి

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ :నూతనంగా ఫుడ్ కోర్ట్‌లో వ్యాపారం చేసేవారు నాణ్యతలో రాజీ పడకుండా వ్యాపారం చేసి ప్రజల మన్ననలను పొందాలని, అలాగే నిరుద్యోగులు స్వయం ఉపాధిని కల్పించుకొని నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్ స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రెడ్డి ఫుడ్ కోర్ట్ ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన, రుచికరమైన వంటలతో వినియోగదారుల మన్ననలు పొందాలని, వ్యాపారం అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామ్ రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, రషీద్ బేగ్, కమలాకర్, నవాబ్, సింగారం మల్లేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నానని, పార్టీ నాయకులు కార్యకర్తలు అండతో సమస్యలను తెలుసుకుంటూ తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించారు. అదేవిదంగా పలు సంక్షేమ సంఘాల నాయకులు కాలనీలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు.

## ఉద్యోగుల ఇళ్ల స్థలాల పంపిణీని అడ్డుకోవడం బాధాకరం

### సహకార శాఖ డైరెక్టర్ శ్రీనివాసరావును కలిసిన తెలంగాణ పెన్షనర్ల సంఘం నేతలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :గత మూడు దశాబ్దాలకు పైగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ఇళ్ల స్థలాల పంపిణీ సమస్య కొలిక్కి వస్తున్న తరుణంలో కొంత మంది అడ్డుకునే ప్రయత్నాలు చేయడం బాధాకరమని బీటీఎన్జీఓ హౌసింగ్ సొసైటీ, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ కార్యకలాపాలను అడ్డుకునే కుట్రలు మానుకుని ఉద్యోగులు, పెన్షనర్ల సొంతింటి కల నెరవేరెందుకు సహకరించాలని కోరారు. ఈ మేరకు బీటీఎన్జీఓ గచ్చిబౌలి మాక్స్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు అబ్దుల్ సాదిక్, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి తదితరుల ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సహకార శాఖ డైరెక్టర్ శ్రీనివాసరావును కలిసి ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియకు సహకరించాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .... రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు సుముఖంగా ఉందని చెప్పారు. 33 ఏళ్ల క్రితం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో సర్వే నంబర్లు 36, 37 లలో ఇళ్ల స్థలాలను కేటాయించినప్పటికి పరస్పర ఆరోపణలతో సమస్యను జటిలం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం వల్ల స్థలాల కోసం ఎదురుచూసి అనేక మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాత సమస్యలు ఉత్పన్నమైతే మరో పదేళ్లు ఎదురు చూడక తప్పదని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే పాలకవర్గంతో చర్చించుకోవాలే తప్ప అనవసర వివాదాలు సృష్టించి ఉద్యోగుల నోటి కాడి ముద్ద నాశనం చేయవద్దని కోరారు. సహకార శాఖ అధికారులు వాస్తవాలు గ్రహించి ఉద్యోగుల అపోహలను దూరం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు అనీఫ్, ముక్తార్ అహ్మద్, అజమ్ హుస్సేన్ , శంకర్, ఝాన్సీ రాణి, స్వర్ణ కుమారి, రామనాథ చెట్టి, కమలాకర్ రావు, ఎస్.వేణుగోపాల స్వామి , శ్రీదేవి, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

## చేపట్టిన పనులు ప్రజా అవసరాలను గుర్తించి త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎస్.ఆర్.డి.పీ.పనుల్లో బాగంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో బైరామల్ గూడ నందు లూప్ ఆకారంలో నిర్మిస్తున్న స్కై ఫ్లై ఓవర్ పనులు దాదావు పూర్తి కావడం జరిగింది. దానిలో బాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన కార్యాలయంలో పలువురు అధికారులచే సమావేశం ఎర్పాటు చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నుంచి చంపాపేట వరకు వెళ్లే ఫ్లై ఓవర్ పనులు ఇంకా పూర్తి కాలేదు.ప్రజలకు తీవ్రమైన రద్దీ ఎర్పడి అసౌకర్యం కలుగుతుంది అని తెలిపారు.కావున వెంటనే అట్టి ఫ్లై ఓవర్ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే చాలా ఆలస్యం అయింది.మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే పనుల్లో వేగవంతం తగ్గుతుంది కావున ఇట్టి ఫ్లై ఓవర్ త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావలని తెలిపారు. కార్య క్రమం లోఎస్.ఈ.రవీందర్ రెడ్డి,ఈ.ఈ.రోహిణి,డీ.ఈ.కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా డివిజన్‌లో కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి పర్యటన



కాప్రా, మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ గాంధీనగర్ లో శుక్రవారం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి పర్యటించారు. .ఈ సందర్భంగా కాలనీ వాసులు నూతన ప్రభుత్వ ఏర్పాటు తర్వాత గాంధీనగర్ పర్యటనకు విచ్చేసిన కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీనగర్ యూత్ అసోసియేషన్ , బస్తీవాసులు . పర్యటనలో స్థానిక ప్రజలు , యువత ను సంప్రదించి కమ్యూనిటీ హాలు భవన మౌలిక సదుపాయాలూ , అధనపు భవనము , ఆరోగ్య ఉపకేంద్ర భవనము , యువతకు వ్యాయామ-క్రీడా సామాగ్రి , కెమెరాల ఏర్పాటు , నూతన పవార్ బోరు తో పాటు రిపేరులో ఉన్న పవర్ బోర్ రిపేరు , రేషన్ షాప్ వీధి మరియు ఇతర వీధులలో నూతన 1ఫీట్ డ్రైనేజీ ఏర్పాటు , త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు, రోడ్డు నిర్మాణము , బస్తీలోని పలు వీధుల్లో రోడ్ల పాచ్ వర్కులు వంటి పలు సమస్యలు తెలుసుకొన్నారు. మరో మూడు రోజుల్లో సంబంధిత అధికారులతో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు వెంకట్ గారు , జవాన్ పీ దశరథ్ ,గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ , జి బాలయ్య , డి దశమంత రావ్ , జి రామ్ చందర్ , హరి , సిహెచ్ మోహన్ , జి శ్రీకాంత్ ,,డి ధర్మేశ , సుధాకర్ , కృష్ణ, బస్తీవాసులు ఎన్ లక్ష్మమ్మ , స్వరూపరాణి , అంజనమ్మ , సుజాత, జి కృష్ణ , ఎన్ కుమార్ , వెంకటేశ్వర్లు , రాజబాబు, కె డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ నాయకులు సయ్యద్ పాష



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిహెచ్ఎంసి ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా ను మాజీ వార్డ్ కమిటీ సభ్యులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ పాషా వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ సమస్యలపై వచ్చిన వారికి నాణ్యమైన సేవలందించాలని కోరినట్లు సయ్యద్ తెలిపారు.

## మేడిగడ్డకు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలు



కాప్రా, మేజర్ న్యూస్.. బీఆర్ఎస్ నేతలు శుక్రవారం మేడిగడ్డకు బయలుదేరారు. కేటీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు ఇతర ముఖ్య నేతలు దాదావు 200 మంది బస్సులో పయనమయ్యారు. ఈ టూర్లో భాగంగా అన్నారం బ్యారేజ్ను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి తో తెలంగాణ భవన్ వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువ శాస్త్రవేత్తలను తయారు చేసేందుకు 9వ తరగతి విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : డి.ఈ.ఓ. ఆర్.రోహిణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః9వ తరగతి విద్యార్థులకోసం "యువిక విజ్ఞాన్ కార్యక్రమం-2024 కింద యంగ్ సైంటిస్టుల పేరిట "నిర్వహించే కార్యక్రమం ఫిబ్రవరి నెల 20వ తేదినుంచి మార్చి,20వ తేదివరకు నిర్వహిస్తున్నందున ,హైదరాబాద్ జిల్లాలో నివసించి 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకుగాను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,హైదారబాద్ జిల్లా డిస్ట్రిక్టు ఆఫీసర్ సి. ధర్మేందర్‌రావులు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు 1జనవరి,2024 తేది నాటికి తొమ్మిదవ తరగతి చదువుతూ ఉండాలని, విద్యార్థి ఇంతకముందు సాధించిన సర్టిఫికేట్ అన్నిటిని స్కాన్‌చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయవల్సి ఉంటుందన్నారు. 8వ తరగతిలో వచ్చిన మార్కులను 50శాతం తీసుకుంటారని,ఆన్‌లైన్‌లో క్విజ్ ప్రతిభకు 10శాతం,ఇంతకుముందు పాల్గొన్న జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ 10శాతంవరకు,ఒలింపియాడ్ లో పాల్గొన్న వాటికి 5శాతంవరకు,స్పోర్ట్స్‌లో పాల్గొన్న వారికి 5శాతంవరకు, స్కౌట్ అండ్ గైడ్,ఎన్.సి.సి./ఎన్.ఎస్.ఎస్. వాటికి 5శాతం,గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు 15శాతం తీసుకుని ఎంపిక చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఫిబ్రవరి, 20వ తేదినుంచి మార్చి,20వ తేదివరకు దరఖాస్తుల స్వీకరణ,మార్చి,28న తొలి జాబితను విడుదల చేస్తారరని, ఏప్రిల్,4న రెండు వారాల వరకు ఎంపికైన విద్యార్థులకు అంతరిక్షం సాంకేతికత,అంతరీక్ష శాస్త్రంపైన అవగాహన,అంతరీక్ష శాస్త్రం అణువ్యర్థనాలపైన,ప్రాథమిక జ్ఞానంను అందించడం జరుగుతుందన్నారు. అంతరీక్ష కేంద్రంలోని ప్రయోగశాల సందర్శన,ప్రముఖ శాస్త్రవేత్తలతో ప్రత్యేక సమావేశం, రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన అంశాలపై తగిన అవగాహన కల్పించడం జరుగుతుందని వారు తెలిపారు.



# వినికిడి సమస్యపై అవగాహన ఉండాలి

**- తెలంగాణాలో వినికిడి లోపం అధికం - హియర్ 'ఎన్' సే క్లినిక్ వైద్యులు సాయికృష్ణ వేగినాడ, గరిమ వేగినాడ**





హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః వినికిడి సమస్యపై అవగాహన కలిగి ఉండాలని హియర్ 'ఎన్' సే క్లినిక్ ఆడియాలజీ హెడ్ డాక్టర్ సాయికృష్ణ వేగినాడ, క్లినికల్ డైరెక్టర్ గరిమ వేగినాడ తెలిపారు. మార్చి 3 ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక ప్రకటన విడుదల చేశారు. చెవి, వినికిడి సంరక్షణ అందరికి అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో వినికిడి లోపం ప్రబలంగా ఉందన్నారు. ప్రతి 23 మందిలో ఒకరికి, 65 ఏళ్లు పైబడిన వారిలో మూడో వంతు మందిని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం తగిన విధంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. వినికిడి సమస్యపై అవగాహన పెంచడానికి విద్యా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే పిల్లలలో నివారణ చర్యలు, వినికిడి లోపం ప్రారంభ సంకేతాలు, సకాలంలో జోక్యంపై సమాచారాన్ని వ్యాప్తి చేయాలన్నారు.

నవజాత శిశువులలో వినికిడి సమస్యలు గుర్తించడానికి ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో వినికిడి స్క్రీనింగ్‌లు అవసరమన్నారు. ఇది నవజాత శిశువులలో వినికిడి లోపాన్ని ముందుగా గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. భాష, కమ్యూనికేషన్ అభివృద్ధికి వీలు కల్పిస్తుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆడియోలాజికల్ సేవలు అందుబాటులో ఉండాలన్నారు. వినికిడి లోపం మెదడు క్షీణతను వేగవంతం చేస్తుందన్నారు. సామాజిక ఒంటరితనానికి కారణమవుతుందన్నారు. చిత్త వైకల్యానికి దారి తీయవచ్చన్నారు. వినికిడి లోపం ఉన్న రోగులు కమ్యూనికేషన్ కోసం అవసరమైన మానసిక ప్రయత్నం, ఒత్తిడి, హార్మోన్ స్థాయిలను పెంచడం తదితర కారణాలతో అలసటకు గురవుతారని తెలిపారు. చెవులు నడవడానికి అవసరమైన సూచనలను అందిస్తాయని, వినికిడి లోపం ఉంటే కమ్యూనికేషన్‌ను ప్రభావితం చేస్తుందన్నారు. ఇది సమతుల్యతకు దారి తీస్తుందన్నారు. జన్యుశాస్త్రం, శబ్దం బహిర్గతం, మందులు, తలకు గాయాలు, ఇన్ఫెక్షన్‌లతో సహా వివిధ కారకాలు వినికిడి లోపానికి దోహదం చేస్తాయన్నారు.వినికిడి పరికరాలకు అనేక రాయితీలు ఉన్నాయన్నారు. అయినా వీటిని ఇంటికి తీసుకెళ్లిన తరువాత రోగి ధరిస్తారా లేదా అన్నది తెలియడం లేదన్నారు. ఈ కామర్స్ లో వినికిడి పరికరాల అమ్మకాన్ని నిషేధించారన్నారు. వినికిడి సమస్యను గుర్తించడానికి ఆడియోలజిస్ట్‌లు, ప్రైమరీ కేర్ ఫిజిషియన్‌లతో సహా ఆరోగ్య సంరక్షణ నిపుణులకు శిక్షణ అందించాలన్నారు. చెవి, వినికిడి సంరక్షణను ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవల్లో ఏకీకృతం చేయాలన్నారు. ప్రజారోగ్యం ప్రాథమిక అంశంగా వినికిడి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విధానాలను సమర్థించాలన్నారు. టెలిహెల్త్ సేవలను మెరుగుపరచడానికి టెక్నాలజీ ఉపయోగించాలన్నారు. వినికిడి లోపం ఉన్న వారికి సహాయక వాతావరణాన్ని పెంపొందించాలని తెలిపారు. వినికిడి లోపం కోసం కారణాలు, చికిత్సలను అర్థం చేసుకోవడానికి పరిశోధనలలో పెట్టుబడి పెట్టడం అవసరమన్నారు. సహాయక పరికరాల అభివృద్ధికి, మెరుగైన చికిత్సా పద్ధతులకు వినికిడి సంరక్షణలో ఆవిష్కరణలను ప్రోత్సహించాలని కోరారు.

# బన్సీలాల్‌పేట స్టెప్ వెల్లో ఎఫ్‌ఎల్‌ఓ కార్యక్రమం నిర్వహణ

**-బన్సీలాల్‌పేట మెట్ల బావి నీటిని తాగేందుకు చూడాలన్నది మా కల: కల్పనా రమేష్**

**-తెలంగాణ రాష్ట్రంలోని 300 మెట్ల బావులన్నీ పునరుద్ధరించబడతాయని ఆశిస్తున్నాం: కల్పనా రమేష్ భవన్**

**-భగవంతుడు యొక్క పూర్తి రూపం భూమి(నేల), గగన్(ఆకాశం, వాయు(గాలి), ఆ(అగ్ని, నీర్(నీరు): అక్షత్ గుప్తా**





హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః ( లేడీస్ ఆర్గనైజేషన్) శుక్రవారం సాయంత్రం బన్సీలాల్పేట్ స్టెప్ వెల్లో పురాణాలు, వారసత్వం, సంస్కృతి మరియు నీటి సంరక్షణ యొక్క అపూర్వమైన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా కల్పనా రమేష్ మాట్లాడుతూ మెట్ల బావులకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అవి మనకు శకం వెనుక ఉన్న చరిత్రను గుర్తు చేస్తాయి. దేశంలో అనేక వందల సంవత్సరాల నాటి 3000 మెట్ల బావులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 300 మెట్ల బావులు ఉన్నాయి. 18 నెలల కృషి తర్వాత బన్సిల్పేట మెట్ల బావి పునరుద్ధరించబడ్డాయి. ఇది 22 లక్షల లీటర్ల వరకు మరియు ఏటా కొన్ని కోట్ల వరకు నీటిని నిల్వ చేయగలదు. మెట్ల బావులు ప్రాంతంలో వరదలను తగ్గిస్తాయి. బన్సీలాల్పేట మెట్టు బావిని తాగునీరుగా మార్చాలన్నదే మా కల. తెలంగాణ రాష్ట్రంలోని 300 మెట్ల బావులన్నీ అతి త్వరలో పునరుద్ధరించబడాలని కల్పన ఆకాంక్షించారు.బన్సిల్పేట మెట్ల బావి పునరుద్ధరణ విజయగాథ న్యూఢిల్లీలో ప్రతిధ్వనించింది మరియు హైదరాబాద్లోని రాష్ట్రపతి నిలయంలో ఒక పురాతన మెట్టు బావిని పునరుద్ధరించడానికి వారు మమ్మల్ని ఆహ్వానించారు, అని ఆమె పంచుకున్నారు. నీరు ఒక అందమైన సహజ వనరు అని ఆమె ముగించారు. అక్షత్ గుప్తా పురాణాల నుండి ఒక ఎకరం కథలను పంచుకున్నారు. అతను మిథాలజీ హెరిటేజ్ గురించి వివరించారు 'భగవాన్' అంటే ఏమిటో వివరిస్తూ ఆయన (భూమి) మట్టి; అర్థం (); అర్థం (); అంటే (వాయు) గాలి మరియు అంటే (నీర్)నీరు. భగవాన్ ఆంటీ బ్యాంచ్భూతముకు తప్ప మరొకటి కాదు. భగవంతుడు మన చుట్టూ ఉన్నాడు, ప్రతిచోటా ఉన్నాడు అన్నారు. చైర్పర్సన్ శ్రీమతి రీతూ షాతో ఆయన సంభాషణలో ఉన్నారు. చివరలో నిర్వహించారు ఆకృతి కథక్ కేంద్రం వారు కథక్ ప్రదర్శన మహిషాసుర మర్దిని స్తోత్రం వారి ప్రదర్శనకు హైలైట్గా నిలిచింది

పురాణాలు మరియు వారసత్వం యొక్క లోతుల్లోకి మనము ఆకర్షణీయమైన ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు మంత్రముగ్ధులను మరియు ఆశ్చర్యాన్ని కలిగించే రంగంలోకి అడుగుపెట్టమని ప్రేక్షకులను సుమారు 150 మందిని రీతూ షా తన ప్రారంభ వ్యాఖ్యలలో తెలిపారు. యుగయుగాలుగా నాగరికతలను రూపుమాపిన పురాణాలు మరియు ఇతిహాసాలను అన్వేషించేటప్పుడు మన సాంస్కృతిక వారసత్వం యొక్క గొప్ప వస్త్రాలలో మునిగిపోండి అన్నారు

# నేడు పబ్లిక్ గార్డెన్‌లోని లలితా కళాతోరణం న్యూజెన్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 15వ వార్షికోత్సవం-కె.రవికుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃగుడిమల్కాపూర్ మార్కెట్ శివ్‌బాగ్ చౌరస్తావద్ద,మొఘల్‌కా నాలా రింగ్‌రోడ్డు వద్దగల ప్రముఖ విద్యా సంస్థ అయిన న్యూజెన్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 15వ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం 4.00 గంటలకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని లలితా కళాతోరణం ప్రాంగణంలో పెద్ద ఏత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ కాపూరి రవికుమార్ తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, యోగా,కరాటేవంటి వాటిలోకూడ తమ ప్రతిభను కనబర్చి,సత్తాను చాటుతారన్నారు. తమ పాఠశాల క్రమ శిక్షణకు,ఉత్తమ విద్యాకు,ఉత్తమ ఫలితాలను సాధించడంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, ఈ వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు పలువురు ముఖ్య అతిథులుకూడ పాల్గొంటున్నట్లు రవికుమార్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు వార్షికోత్సవంలో ప్రదర్శించే కార్యక్రమాలను పూర్తిగా తిలకించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కె. రవికుమార్ కోరారు.

# 9న కళాదర్బార్ 'నారీశక్తి పురస్కారాలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కళాదర్బార్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళాదినోత్సవాన్నిపురస్కరించుకుని ఈనెల 9న సా5గం.లకు త్యాగరాయగానసభ ప్రధానవేదికపై వేడుక నిర్వ హిస్తున్నారు.ఈమేరకు సంస్థ వ్యవస్థాపకులు పొత్తూరు రంగారావు ఓ ప్రకటనలో తెలపారు.సముద్రాల వేణుగోపాలాచారి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.ఝాన్సీలక్ష్మీబాయినారీశక్తి పురస్కారాలను వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులైన మహిళలకు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే కేపీ వివేకానంద





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది ఎమ్మెల్యే కేపీ వివేకానందని సూచించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ పరిధి రంగానగర్ కాలనీలోని శ్రీ సీతా రామాంజనేయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గజముఖ శివలింగ ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారు వర్రపసాద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, హనుమంతరావు, రాంపప్రసాద్, సత్యనారాయణ, సతీష్, రామకృ్‌ఎష్ణ, ఎల్లప్ప, సదానంద్, సరోజ, పద్మజా రెడ్డి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## బంధన్ బ్యాంక్ రెండు కొత్త శాఖలు ఆరంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ లోని చార్మినార్ ఒకట మరియు అబిడ్స్ వద్ద మరొకటి 2 బంధన్ బ్యాంక్ శాఖలు శుక్రవారం ప్రారంభించారు. ఈ కొత్త శాఖల ప్రారంభంతో దేశ వ్యాప్తంగా బ్యాంక్ శాఖల సంఖ్య 1664 నకు చేరుకున్నాయి.చార్మినార్ శాఖను గోల్కొండ శ్రావణ్, జనరల్ సెక్రటరి, చర్మామాన్ స్వర్ణకార అసోసియేషన్ వారు ప్రారంభించారు మరియు అబిడ్స్ శాఖను అడిషనల్ కమీషనర్, తెలంగాణా దేవాదాయ శాఖా వారు ప్రారంభించారు. అబిడ్స్ శాఖను ప్రారంభోత్సవ కార్యక్రమంలో బంధన్ బ్యాంక్ సీనియర్ అధికారులతో పాటు స్థానిక ప్రముఖులు పాల్గోవటం జరిగినది. ప్రతి భారతీయ పౌరుడు ఎక్కడ నివసిస్తున్న అతని ఆర్ధిక అవసరాలను తెలుసుకుని విభిన్న ఆర్ధిక పథకాలను అందించుటకు బంధన్ బ్యాంక్ కట్టుబడి ఉంటుందని నూతన శాఖలు ప్రారంభం సందర్భంగా తెలిపారు.తెలంగాణా రాష్ట్రంలో నుతంగా రెండు శాఖను ప్రారంభించటం మాకు చాల సంతోషంగా ఉంది అన్నారు ఈ సందర్భంగా మాట్లాడిన బంధన్ బ్యాంక్ ఎండీ సీఈఓ చంద్ర శేఖర్ ఘోష్. రాష్ట్రంలోని ఖాతాదారుల అనేకమైన బ్యాంకింగ్ అవసరాలను తీర్చుటకు తమ బ్యాంక్ కట్టుబడు ఉంటుంది అన్నారు. మా పైన ఖాతాదారులు చూపిస్తున్న విశ్వాసమే మేము మా శాఖలను ఇక్కడ ప్రారంభించుటకు దోహదపడినట్లు తెలిపారు. ఖాతాదారుల సౌలభ్యత కొరకు మా డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను మెరుగుపరచుటకు మేము దృ్‌ఎష్టి సారిస్తున్నాము అన్నారు. మానవ సంబంధాలు మరియు తమ బ్యాంకింగ్ అనుబంధాల పైన విశ్వాసం కనపరిచే వర్గాల ప్రజల కోసం కూడ మేము శాఖలను స్థాపిస్తామని చంద్ర శేఖర్ ఘోష్ అన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ :ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన చింతల్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర శుక్రవారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన ప్రాణ త్యాగాలు వృా ఎధా కాదని అదేవిధంగా సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడుతుందని విశ్వాసం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిలివేరు శ్రీనివాస్ మాదిగ, సంఘీ మహేష్ జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నడిమిదొడ్డి సలోని, లతా, రాణి, నరసింహులు, కలుమూరి కురుమయ్య, ఆటో యూనియన్ నాయకులు బలరాం తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలంలోని తిరుమలనగర్, రాజీవ్ నగర్ పాఠశాలల విద్యార్థులకు క్యాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు పీపుల్ విత్ హియరింగ్ ఇంపైరెడ్ నెట్వర్క్ వారి ఆధ్వర్యంలో వీ-గార్డ్ వారి సౌజన్యంతో వేసవి దృ్‌ఎష్ట్యా తాగునీటి కోసం బహూకరించిన వాటర్ కూలర్ లను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ముఖ్య అతిథిగా హాజరై సంస్థ ప్రతినిధుల తో కలిసి ప్రారంభించారు.అనంతరం కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ వాటర్ కూలర్ లను పాఠశాలలకు బహూకరించిన స్వచ్ఛంద సంస్థల ప్రతనిధులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, గురువులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విశాల్, బాలకృ్‌ఎష్ణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నాగేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, జ్యోతిర్మయి మరియు కాలనీ అధ్యక్షులు మల్లేశ్ గౌడ్, స్థానిక నాయకులు సాయి కుమార్, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్యూ జీవనశైలి బ్రాండ్‌లను విస్తరిస్తున్న స్నాప్‌డీల్

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ వాల్యూ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ అయిన స్నాప్‌డీల్, సరసమైన ధరలలో బ్రాండెడ్ వస్తువులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దాని వేల్యూ లైఫ్ స్టైల్ బ్రాండ్స్ ను మరింత బలోపేతం చేసింది. బ్రాండ్-ఆధారిత , వాల్యూ-ఫోకస్డ్ షాపింగ్ దిశగా పెరుగుతున్న ధోరణులను గుర్తిస్తూ, విలువ-అవగాహన ఉన్న వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని నాణ్యమైన వస్తువులను అందించే విభిన్న జీవనశైలి బ్రాండ్‌లను స్నాప్‌డీల్ ఆన్-బోర్డ్ చేసింది. స్నాప్‌డీల్ యొక్క నూతన ఫ్యాషన్ లైనప్‌లో జాకీ, రోసలైన్ బై జివామే, వరంగా, హౌస్ ఆఫ్ రామ్‌రాజ్ కాటన్, జాన్ ప్లేయర్స్, క్లోవియా, రెడ్ టేప్, జనస్య, ఆరేలియా, నౌటీ నట్టి మరియు కొత్తగా ప్రవేశపెట్టిన కెచ్ మరియు మరిన్ని బ్రాండ్‌ల ఆకట్టుకునే జాబితా ఉంది. ఈ బ్రాండ్‌లు రూ 249 నుండి 999 వరకు ఉన్న దుస్తుల శ్రేణిని అందిస్తాయి, స్టైల్ లేదా నాణ్యతపై రాజీ పడకుండా యాక్సెసిబిలిటీని నిర్ధారిస్తుంది. పాదరక్షల విభాగంలో, స్నాప్‌డీల్ ఇప్పుడు కార్టన్ లండన్, స్పార్క్స్ , క్యాంపస్ మరియు యాక్షన్ వంటి బ్రాండ్‌ల నుండి స్టైలిష్ కలెక్షన్లను అందిస్తుంది, ధరలు కేవలం రూ. 599 నుండి ప్రారంభమవుతాయి. సౌకర్యం, శైలి, కొనుగోలు ధరపై దృ్‌ఎష్టి సారించి, వినియోగదారుల బేస్ ను విస్తరించడం లక్ష్యం గా ఈ బ్రాండ్‌లు స్నాప్‌డీల్ యొక్క పాదరక్షల ఫ్యాషన్‌ని పునర్నిర్వచించాయి. అదనంగా, స్నాప్‌డీల్ యొక్క అనుబంధ లైనప్ బాగ్గిట్ , డేనియల్ కేలీన్ మరియు ఇతరుల వంటి ప్రసిద్ధ బ్రాండ్‌ల నుండి విభిన్న శ్రేణిని కలిగి ఉంది, ఇది ఏదైనా దుస్తులకు ఖచ్చితమైన ముగింపును జోడిస్తుంది. నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన/సాటిలేని ధరలకు అందించాలనే నిబద్ధతతో, స్నాప్‌డీల్ వినియోగదారులకు వారి ఫ్యాషన్ ఎంపికలలో శైలి మరియు సరసమైన ధర రెండింటినీ కోరుకునే గమ్యస్థానంగా ఉంది. ప్లాట్‌ఫారమ్ యొక్క తాజా వ్యూహాత్మక ఎత్తుగడ వివేకవంతులైన విలువ-చేతన దుకాణదారుడి డిమాండ్‌లను తీర్చడానికి రూపొందించబడిన వస్తువులతో బహుళ బ్రాండ్‌లను ఆన్‌బోర్డ్‌లోకి తీసుకువస్తుంది. స్నాప్‌డీల్ సీఈఓ హిమాన్షు చక్రవర్తి మాట్లాడుతూ విలువ-కేంద్రీకృ్‌ఎత జీవనశైలి కోసం స్నాప్‌డీల్‌ను గో-టు డెస్టినేషన్‌గా నెలకొల్పడమే మా లక్ష్యం. స్నాప్‌డీల్ గణనీయమైన అభివృ్‌ఎద్ధి దశలోకి ప్రవేశిస్తున్నందున, ఇది సంపూర్ణ ఫ్యాషన్ గమ్యస్థానంగా అభివృ్‌ఎద్ధి చెందడంలో మా ప్రగతిశీల వైఖరిని ప్రతిబింబిస్తుంది. సరసమైన ధరలలో నాణ్యమైన జీవనానికి ప్రాధాన్యతనిచ్చే వినియోగదారుల కోసం మేము స్థిరంగా కొత్త బ్రాండ్‌లను పోర్ట్‌ఫోలియోకు జోడించాలని, స్టైలిష్, విలువలతో నడిచే జీవనశైలిని అందించాలని ప్లాన్ చేస్తున్నామని అన్నారు.

## అతిథులొచ్చినా, మిత్రులొచ్చినా చాయ్‌తోనే మర్యాదలు మొదలవుతాయి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఉదయం లేవగానే వేడి వేడి పొగలు గక్కుతూ పలకరిస్తుంది. సాయంత్రం స్నాక్స్‌తో దోస్తీ కడుతుంది. దోస్తీలతో కలిస్తే.. వన్ బై టూ అంటూ అభిమానం పంచుతుంది. అతిథులొచ్చినా, మిత్రులొచ్చినా చాయ్‌తోనే మర్యాదలు మొదల వుతాయని శంభీపూర్ క్రిష్ణ పేర్కొ న్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట రింగ్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఘరం చాయిను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ నూతనంగ ఏర్పాటు చేసిన గరం చాయి దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి నగేష్, వినోద్, నిర్వహకులు గణేష్, రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శుచి శుభ్రతతో కూడిన రుచికరమైన టీ ని అందించాలి : శంభీపూర్ క్రిష్ణ







దుండిగల్ మేజర్ న్యూస్ :సుచి శుభ్రతతో కూడిన రుచికరమైన టీ, అందజేసి వినియోగదారులను ఆకట్టుకోవాలని కౌన్సిలర్‌శంభీపూర్ క్రిష్ణ సూచించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ దుండిగల్ చౌరస్తా మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన టీ టైమ్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగ ఏర్పాటు చేసిన టీ టైమ్ దినదినాభివృ్‌ఎద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి వైస్ చైర్మన్ బొంగునూరీ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు శంకర్ నాయక్, గోపాల్ రెడ్డి, భారత్ కుమార్, సీనియర్ నాయకులు కుంటి నాగరాజు, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్ నాయక్, ఎక్స్ సర్పంచ్ కావలి గణేష్, నాయకులు భీమ్ సింగ్, జగన్ నాయక్, రవీందర్ నాయక్, మోర అశోక్, ప్రేమ్ కుమార్, వెంకటేష్, హనుమంత్ రెడ్డి, ప్రేమ్ సింగ్, మోర హరీష్, రోషన్, నిర్వహకులు లాల్ సింగ్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇంటర్మీడియేట్,పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఏలాంటి లోటుపాట్లు లేకుండా అప్రమత్తంగా పరీక్షలను నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా ఇంటర్మీడియేట్,పదవ తరగతి పరీక్షలపై, ప్రజా పాలన సేవా కేంద్రాలపై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఏస్పీలతో నిర్వహించి కలెక్టర్లకు పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టరు ప్రత్యేకంగా జిల్లా విద్యాశాఖ అధికారులతోకల్సి సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియేట్,పదవ తరగతి పరీక్షలపై ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్షలు సజావుగా జరిగే విధంగా అధికారులు చూడాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు,ఫ్లైయింగ్ స్క్వాడ్‌సెట్టింగ్ స్క్వాడ్‌లు పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు హేమంత్ కేశవ్ పాటిల్,జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా అధికారి,జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. రోహిణి,రెవెన్యూ,విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగుళూరు బాంబు పేలుళ్లతో నగరంలో అప్రమత్తమైన పోలీసులు

## వాహనాలు, లాడ్జీలు తనిఖీలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; బెంగుళూరులోని ఓ కేఫ్ లో శుక్రవారం జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో నగరంలో పోలీసులు తనికీలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు మహంకాళి డివిజన్ లోని మార్కెట్, మహంకాళి, రాంగోపాల్పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏసీపీ రవీందర్ ఆధ్వర్యంలో వాహనాలను తనికీలు చేశారు. మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రశాంత్ థియేటర్, ఆదయ్యనగర్, పాలికాబజార్ ప్రాంతాల్లో ఏసీపీ రవీందర్, ఇన్స్పెక్టర్ రామకృష్ణ సిబ్బంది కలిసి అనుమానిత కార్లు, ద్విచక్ర వాహనాలను ఆపి సోదాలు చేశారు. అలాగే మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాణిగంజ్ చౌరస్తా, రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీజీరోడ్ షాలినీ చౌరస్తాలో అనుమానిత వాహనాలను నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పలు లాడ్జీల్లో కూడా పోలీసులు సోదాలు చేసి అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ మాట్లాడుతూ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఫుట్ పాత్ వ్యాపారులు, వ్యాపారులు కూడా ఎలాంటి అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.



# ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ భూస్థాపితం ఖాయం

- 15 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవడం ఖాయం
- మల్కాజ్ గిరి పార్లమెంట్ లో గెలిచేది కాంగ్రెస్ యే
- సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి రాజకీయ భవిష్యత్తు భూస్థాపితం కావడం ఖాయమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై చాలెంజ్ విసిరే దమ్ము కేటీఆర్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనతో తెలంగాణ ప్రజల విసిగి వేసారి పోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ఇంకా తాము అధికారంలో ఉన్న విధంగా భారత రాష్ట్ర సమితి నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని పరిగణలోకి తీసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో పోటీ చేసిన ఏ నాయకుడైనా అసెంబ్లీకి రావడం ప్రజా సమస్యలపై చర్చలు చేయడం ఆనవైతిగా ఉంటుందని అయితే కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రమాణ స్వీకారం చేసి కూడా అసెంబ్లీ రాకపోవడం ఆయన రాజకీయ దివాళి కోరుతనానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రజలు సుభిక్షంగా ఉంటే టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 6 గ్యారంటీల హామీతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 15 పార్లమెంట్ స్థానాలు గెలుపొంది కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్ర సమితికి తగిన బుద్ధి చెబుతుందని అన్నారు.

# కుమ్మరి వృత్తి దారులకు నెల నెలా పింఛన్ మంజూరు చేయాలి

- వృత్తిదారులకు కుమ్మరి బంధు అందజేయాలి
- నామినేటెడ్ పోస్టుల్లో కుమ్మర్లకు అవకాశాలు కల్పించాలి
- సామాజిక కార్యకర్త, ఉద్యమ నాయకులు, కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్, వీరభోగ వసంత రాయలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకుల వృత్తి కరువై ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడ్డ కుమ్మరి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, వృత్తి దారులకు నెల నెలా ఫించన్ మంజూరు చే యాలని సామాజిక కార్యకర్త, తెలంగాణ ఉద్యమ నాయకులు, కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ వీర బోగ వసంత రాయలు కోరారు. అన్ని విధాలుగా అభివృద్దికి దూరంగా ఉన్న కుమ్మరి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం వసంత రాయలు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ సిఎంకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కుమ్మరి కులస్తులను ఆదుకోవాలని కోరారు. కుమ్మరి కులస్తుల ఆర్దికాభివృద్ది కోసం పోరాటం చేస్తు తెలంగాణ రాష్ట్ర సాదనకై తన వంతు కృషి చేశానని, రాష్ట్రంలో వృత్తిని నమ్ముకొని లక్షలాది మంది కుమ్మర్లు జీవనోపాది లేక ఆర్థికంగా వెనకబడి ఉన్నారని అలాంటి వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన చేయూత అందించాలని విజ్ఞప్తిచేశారు. సామాజిక కార్యకర్తగా, డాక్టర్‌గా సమాజానికి తన వంతు సేవలు అందిస్తున్నానని ఈ సందర్భంగా డాక్టర్ వీర బోగ వసంత రాయలు డిప్యూటీ సిఎంకు వివరించారు. స్పందించిన డిప్యూటీ సిఎం తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు డా. వీరబోగ వసంత రాయలు తెలిపారు. ..

# ఏఎస్ రావు నగర్ సొసైటి ఎన్నికల్లో సోమయ్యచారి ప్యానెల్ ఘన విజయం

కాప్రా, మేజర్ న్యూస్... ఈసిఐఎల్ ఎంప్లాయిస్ హౌస్ కో అపరేటివ్ హౌస్ కన్స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్ ఏఎస్రావునగర్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఈఎన్నికల్లో ఉమ్మడి వేదిక పేరుతో పోటి చేసిన సోమయ్యచారి ప్యానెల్ అభ్యర్థులు 11 మందికి గాను 10 మంది సభ్యులు విషయం సాదించారు. ప్రగతిశీల ప్రజస్వామ్య కుటమి నుంచి ఓకేఒక అభ్యర్థి గెలిచారు. ఎన్నికల అధికారి నాగలింగచారీ తెలిపిన వివరాల ప్రకారం సోసైటి డైరెక్టర్లుగా బిబిజి . తిలక్ 257 ఓట్లతో, కాసోజు సోమయ్యచారీ 256 ఓట్లు, బివి.సుబ్బారావు 229, ఏ.రాజమల్లు 221, విజయ్కుమార్ 216, ఎమ్ బసవేశ్వర్రావు 206, ఎస్.దామోదర్రెడ్డి 203, ఎమ్.రామమూర్తి 193 ఓట్ల మేజార్టీతో గెలుపొందారు. మహిళ కోటా నుంచి నలుగురు అభ్యర్థులు పోటీ చేయగా ఎస్.రామాలక్ష్మి, రంజనా మలత్కర్, ఎస్టి కోటలో ఇద్దరు అభ్యర్థులు పోటీ చేయగా యోగ్రం నాగయ్య విజయం సాదించినట్టు ఎన్నికల అధికారి నాగలింగచారీ తెలిపారు. రెండు రోజులలో కమిటి కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్టు ఎన్నికల అధికారి తెలిపారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## ఇసామియాబజార్ కమ్యూనిటి హాల్ వద్ద పలు సమస్యలపై సుల్తాన్‌బజార్ డివిజన్ పోలీసు అధికారులతో ప్రత్యేక చర్చ



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః ఇసామియాబజార్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీహాల్‌వద్ద శాంతిభద్రతలు,ట్రాఫిక్ సమస్య,అక్రమ కమర్షియల్ గూడ్స్ వెహికల్స్ పార్కింగ్‌పై ప్రత్యేకంగా సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. శంకర్, ఇన్‌స్పెక్టర్ కొత్తపలి ముత్తు,ఎస్.ఐ.లతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేకంగా కమిటీ కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్, దిలీప్ ఘనాతేలు కమ్యూనిటీహాల్‌వద్ద చోటుచేసుకున్న సమస్యల గురించి ప్రత్యేకంగా ఏ.సి.పి. శంకర్, ఇన్‌స్పెక్టర్ ముత్తుకు వివరించారు. అందుకు ఏ.సి.పి. శంకర్ స్పందించి, త్వరలో ట్రాఫిక్ అధికారులతోకల్సి ప్రత్యేక సమావేశం నిర్వహించి, తగిన చర్యలు తీసుకుంటామని తగిన హామీ ఇచ్చినట్లు బద్దం సతీష్‌గౌడ్,దిలీప్ ఘనాతేలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. శ ంకర్,ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు,ఎస్.ఐ.లను కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## ఈనెల 17వ తేదిన శ్రీగీతా భవన్‌లో శ్రీమద్భగవద్గీత సంపూర్ణ పారాయణం

### -శ్రీమద్భగవద్గీతా క్షేత్రం కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసికింద్రాబాద్ జనరల్ బజార్ అంజలీ థియేటర్ ఏదురుగా సోమ సుందరం వీధిలోగల శ్రీగీతా భవన్‌లో ఈనెల 17వ తేదిన ఉదయం 9.30 గంటలనుంచి మధ్యాహ్నం 2.00 గంటలవరకు "శ్రీమద్భగవద్గీత సంపూర్ణ పారాయణం-శ్రీమద్భగవద్గీతా క్షేత్రం" కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తాడూరి విశ్వేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు.. ఈ పారాయణం కార్యక్రమంలో పాల్గొనే భక్తులు తప్పని సరిగ్గా తమ వెంట ఆధార్ కార్డును తీసుకురావాలని,ఏవరైతే భక్తులు ఈ పారాయణం పూజ కార్యక్రమంలో పాల్గొనాలనుకునేవారు ఒకరోజు ముందుగా తమకు ఫోన్‌చేసి,తగిన సమాచారం అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఏవరైతే కురక్షేత్రం జ్యోతిసర్,మోక్ష ధామంకు వచ్చే భక్తులుకూడ ఈనెల 17వ తేదిన శ్రీగీతా భవన్‌కువస్తే,అందరితో తగిన పరిచయాలు పెరుగుతాయని ఆయన చెప్పారు. మరిన్ని పూర్తి వివరాలకు ఫోన్ 9290444203అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## విశ్వనాథ్ విశిష్ట నటనా పురస్కారాలు ప్రదానం





ముషీ రాబాద్/ రవీం ద్రభారతి, మేజర్ న్యూస్ః ప్రముఖ సినీ నటి డబ్బింగ్ జానకి, సినీననటుడు హేమ సుందర్‌లకు విశ్వనాథ్ విశిష్ట నటనా పురస్కారాలు ప్రదానం చేసారు. యువక ళావాహిని ,తెలంగాణ భాషాసాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో కళాతపస్వి డా.కే.విశ్వనాథ్ జయంతి సభ జరిగింది.సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది.విశ్వనాథ్ విశిష్ట నటనాపురస్కారాలు ప్రదానం –చేసారు.జస్టిస్ కే.లక్ష్మణ్ (తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి),సారిపల్లి కొండలరావు,పాలకుర్తి మధుసూదన్‌రావు,మామిడి హరిక్రిష్ణ,ఏడిదరాజా,పి.జ్యోతి,ఎస్వీరామారావు అతిథులుగా హాజరయ్యారు.విశ్వనాథుని అపురూత గీత మధురిమలను గాయనీగాయకులు విన్పించారు.సంధ్యావర్షిణి,త్రినాథరావు,లలితారావులు పాటలను ఆలపించారు.లంక లక్ష్మీనారాయణ –యువకళావాహిని సంస్థ అధ్యక్షులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## 'స్వరజతుల లయ విన్యాసం...'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వీణాపాణి కళానిలయం సంస్థ ఆధ్వర్యంలో జగదేక వీరుని కథ–స్వరజతుల లయవిన్యాసం,అభినయ విలాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది.రావణబ్రహ్మ ఏకపాత్రాభినయం కార్యక్రమం జరిగింది.వ్యవస్థాపక అధ్యక్షుల జీఎం శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.హంసాంజలి నాట్యాలయ నృత్యకళాకారుల నృత్యం అలరించింది.అక్కిరాజుసుందర రామకృష్ణ ,అనుముల ప్రభాకరాచార్య,కొండపల్లి రఘు,త్రినాథరావు,దొంతి జంగయ్యగౌడ్ కార్యక్రమంలో పాల్గొని , తమ అభినయంతో అలరించారు.గాంధీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## ఒకే నెలలో 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి

**- పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపణ - అభినందించిన కుటుంబ సభ్యులు**





కందుకూరు, మేజ్‌న్యూస్ ( మార్చి 01): తెలంగాణ ప్రభుత్వంలో గురుకుల బోర్డు విడుదల చేసిన ఫలితాలలో ఒకే నెలలో 4 ప్రభుత్వం ఉద్యోగాలు సాధించిన యువతి శభాష్ అనిపించింది. వివరాలలో వెళ్తే రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం నేదునూర్ గ్రామానికి చెందిన అర్ఫా గురుకుల విభాగంలో డిగ్రీ లెక్చరర్ (గణితం), జూనియర్ లె క్చరర్ (గణితం),పీజీటీ ( గణితం), టీజీటీ ( గణితం)లో ఉద్యోగాలు సాధించి ప్రభంజనం సృష్టించింది. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునే నిరూపించిన అర్ఫా మాట్లాడుతూ...తన భర్త ఎండి సల్మాన్ ప్రభుత్వం ఉపాధ్యాయ వృత్తిలో ఉండి నన్ను ప్రోత్సహించడంతో తాను ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. నా చిన్ననాటి కల నేరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు. నేటి విద్యార్థులు విజ్ఞాన వంతులు చేయడానికి డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం ఎంచుకున్నట్లు పేర్కొన్నారు. దీనితో అర్ఫాను కుటుంబ సభ్యులు అభినందించారు.

## పేకాట ఆడుతూ ఎస్వోటీ పోలీసులకు పట్టుబడ్డ పేకాట రాయుళ్లు

మొయినాబాద్ మేజర్ న్యూస్ : పేకాట ఆడుతూ ఎస్వోటీ పోలీసులకు ఐదుగురు పేకాటరాయిలు పట్టుబడ్డ సంఘటన శుక్రవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గండిపేట్ చెరువు సమీపంలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం తెలుసుకున్న ఎస్ఓటి పోలీసులు పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారిలో హిమైత్ నగర్ గ్రామానికి చెందిన మహేందర్ కె నాగేష్ బి మల్లేష్ ఎస్ శ్యామ్ ఎస్ రాజు లు ఉన్నారు వీరిలో మాజీ ఉపసర్పంచ్ షాబాద్ శ్యామ్ ఉండడం విశేషం వీరి నుండి 34,000 రూపాయల నగదు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు ఎవరైనా సరే చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.



లలితప్రియ కమలం విరిసినది' : మెస్ట్రో మ్యూజికల్ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు జయశీల్ సంగీత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారాన్ని కేంద్రప్రభుత్వం ప్రకటించడాన్ని పురస్కరించుకుని సినీసంగీత విభావరి నిర్వహించారు. 'లలితప్రియ కమలం విరిసినది'–శీర్షికన ఈ కార్యక్రమం జరిగింది.మల్టీటాలెంటెడ్ సింగర్ మండల పద్మజ,ఎంపీ లక్ష్మీదేవి,సావిత్రిమూర్తి,సరోజ,భాను,విజయలక్ష్మి,నాగశివరామ్,ఆర్.లక్ష్మి,మ ,దురవాణి తదితరగాయనీ గాయకులు సినీగీతాలను మధురంగా ఆలపించారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నిక



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 01): కందుకూరు మండల సేవాలాల్ సేన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురామ్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమ్‌లాల్ పవార్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షుడు విస్లావత్ శ్రీనునాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి కొర్ర రాజునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా జర్పుల రవినాయక్, ప్రధానకార్యదర్శి కొర్ర రమేష్ నాయక్, గౌరవ అధ్యక్షుడు బానావత్ బాలు నాయక్, కార్యనిర్వహక అధ్యక్షుడు రమావత్ రవి నాయక్, ప్రచారకార్యదర్శి మూడావత్ గవర్ధన్ నాయ్, కోశాధికారి సబావత్ కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయఖ్, లోకేష్ నాయక్, మోతిలాల్ నాయక్, కొర్ర రాజు నాయక్, శంకర్ నాయక్, కార్యదర్శులు వాంకడావత్ వినోద్ నాయక్, సౌమ్య నాయక్, రామచంద్రానాయక్, జగన్,శ్రీను నాయక్‌లు ఎన్నుకున్నారు.

★రైతు సేన కమిటీ: అధ్యక్షుడుగా హట్యా నాయక్, సీతా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్లా నాయక్,ఉపాధ్యక్షుడు పాత్లావత్ బన్సిలాల్ నాయక్, కార్యదర్శి లచ్చు నాయక్,

★సేవాలాల్ యువసేన అధ్యక్షుడు దేవేందర్ నాయక్, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు అమరేందర్,జైపాల్ నాయక్, కృష్ణ నాయక్, గణేష్ నాయక్,వెంకటేష్ నాయక్, కార్యదర్శుల పత్లావత్ హరినాయక్, దేవ్‌సింగ్ నాయక్, సురేష్ నాయక్‌లను ప్రకటించారు.

## మాక్ పోలింగ్‌పై విద్యార్థులకు అవగాహన

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 01): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పోల్కంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ మాక్ పోలింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులే ఎన్నికల అధికారులుగా, అభ్యర్థులుగా నామినేషన్ లు దాఖల చేయడం, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారి చేసారు. పాఠశాలలో పూర్తిగా ఎన్నికల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు ఏ విధంగా వినియోగించుకోవాలనేది విద్యార్థులకు మాక్ పోలింగ్ పై అవగాహన కల్పించారు. ఓటు హక్కు వచ్చిన ప్రతి పౌరుడు ఓటు వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు చేస్తున్న ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా తాము ఎంచుకున్న అభ్యర్థికే ఓటు వేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఇందిరా, సలీం, దత్తాత్రేయ, అశ్విని, విద్యార్థులు, పాల్గొన్నారు.